పత్రికాప్రకటన                                    కాకినాడ , ఆగస్టు 21, 2019.

**స్వఛ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ – 2019 లో పాల్గొనండి.**

**గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి.**

**స్వఛ్ఛ సర్వేక్షణ్ లో జిల్లా రాష్ట్రంలో ప్రధమం.**

**స్వఛ్ఛ సర్వేక్షణ్ కు ఎస్.ఎస్.జి.-2019 ప్రత్యేక యాప్**

-- జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి.

కేంద్ర ప్రభుత్వ స్వఛ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్-2019లో ప్రజలందరూ పాల్గొని స్వఛ్ఛ గ్రామాలను తద్వారా స్వఛ్ఛ జిల్లాగా రూపొందించాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వఛ్ఛ సర్వేక్షణ్ -2019 పై జిల్లాలో నిర్వహించనున్న క్షేత్ర స్థాయి సర్వే పై బుధవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ దేశంలో స్వఛ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కార్యక్రమంను మహాత్మాగాంధీ 150వ జయంతి, అక్టోబర్ 2, 2019 నాటికి పూర్తి అవుతుందని, ఈ కార్యక్రమం పై వివిధ రాష్ట్రాల్లోని జిల్లాల్లో అమలు జరుగుచున్న పారిశుధ్యం, పరిశుభ్రత ప్రత్యేక టీములు ఆగష్టు 15 నుండి సెప్టెంబరు 25 వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించి గ్రామాల్లో నెలకొని వున్న పరిస్థితుల పై నివేదికలను అందిస్తాయని అన్నారు. ఈ నివేదికలు ఆధారంగా ఉత్తమంగా వచ్చిన రాష్ట్రాలకు ప్రత్యేక గ్రాంటును కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఈ విధంగా రాష్ట్రానికి గత సంవత్సరం 97 కోట్లు విడుదల చేసారని అన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం 29 కోట్లు ప్రత్యేక గ్రాంటు వచ్చే అవకాశము వుందని అన్నారు. జిల్లా స్వఛ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలో మొదటి స్థానంలో వుందని అన్నారు. జిల్లాలో నిర్వహించే స్వఛ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ప్రజలందరూ పాల్గొవాలని, అన్ని గ్రామాల్లో స్వఛ్ఛత కార్యక్రమాలు అమలు ద్వారా పారిశుధ్యం, పరిశుభ్రత పాటించాలన్నారు. స్వఛ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఆయా అంశాలను పరిగణలోనికి తీసుకుని జిల్లాకు ర్యాంక్ ఇస్తారని, ఈ ర్యాంక్ కోసం గ్రామీణ ప్రాంతాల్లో సర్వే టీమ్ నేరుగా పరిశీలించడం ద్వారా 30 శాతం, ప్రజల నుండి అభిప్రాయ సేకరణ ద్వారా 35 శాతం సర్వీసు స్థాయి అభివృద్ధి కోసం మార్కులు కేటాయిస్తారని అన్నారు. ఈ టీమ్ లు నేరుగా గ్రామాల్లోని ప్రభుత్వపాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్లు. ఎస్.సి., ఎస్.టి. నివాసిత ప్రాంతాల్లో కమ్యూనిటీ లెట్రిన్ లు, హాట్ బజార్లు, దేవాలయాలు వంటి ప్రాంతల్లో టాయిలెట్ లు వినియోగం, ప్లాస్టిక్ వాడకం పై నియంత్రణ, మురుగు నీరు నిల్వలు లేకుండా చేపట్టే పనులను ఈ బృందాలు పరిశీలిస్తాయని కలక్టర్ అన్నారు.

**స్వఛ్ఛ సర్వేక్షణ్ కు ఎస్.ఎస్.జి.-2019 ప్రత్యేక యాప్ --**

ప్రజాభిప్రాయ సేకరణ లో భాగంగా ఆన్ లైన్ ద్వారా పౌరుల నుండి ప్రజాభిప్రాయం సేకరిస్తారని, దీని కోసం ఎస్.ఎస్.జి.-2019 యాప్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అదే విధంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడీ, ఆశ, ఏఎన్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు, శానిటేషన్ కమిటీ సభ్యులు , స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాల నుంచి కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారని అన్నారు.

ఈ విలేఖర్ల సమావేశంలో జేసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, ఎస్.బి.యం.(జి) కన్సల్టెంట్ సిహెచ్.అప్పారావు, ఆర్.డబ్ల్యూ.ఎస్., ఎస్.ఇ. టి.గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )